నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

యాదాద్రి భువనగిరి

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12

హైదరాబాద్‌కు దగ్గరలో ఉన్న భువనగిరిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని, ఇండస్ట్రియల్ హబ్‌ను కూడా తీసుకొస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న బస్వాపూర్ రిజర్వాయర్ పనులు 98 శాతం పూర్తయ్యాయని, మరోసారి అధికారంలోకి రాగానే తానే స్వయంగా వచ్చి ప్రారంభిస్తానని చెప్పారు. త్వరలోనే సాగునీటిని విడుదల చేసి లక్ష ఎకరాలను సస్యశ్యామలం చేస్తామని తెలిపారు. భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త జిల్లాగా ఏర్పాటైన తర్వాత ఈ ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ హయాంలో భువనగిరిలో అరాచక శక్తులు, అల్లరిమూకలతో అశాంతి ఉండేదని, వాటిని బీఆర్ఎస్ ఏరిపారేసిందని తెలిపారు. నాడు కరువుతో ఉన్న భువనగిరిలో నేడు పుష్కలంగా పంటలు పండుతున్నాయని, యాదాద్రి భువనగిరి జిల్లా భవిష్యత్‌లో బంగారు తునక అవుతుందని చెప్పారు. మరింత అభివృద్ధి కోసం పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

*– యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ)*

## బీఆర్ఎస్ వెంటే భువనగిరి

**సీఎం కేసీఆర్ సభకు పోటెత్తిన జనం**

**50వేల మంది దాకా హాజరు**

**బైక్ ర్యాలీలు, జెండాలతో గులాబీమయమైన పట్టణం**

మధ్య పేజీల్లో..

భువనగిరిలో ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైంది. పల్లె, పట్నం తేడా లేకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 50 వేల మందికిపైగానే జనం తరలి వచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలో గులాబీ జెండాలు పట్టుకొని, బైక్ ర్యాలీలు తీశారు. ఎటుచూసినా జనంతో సభ ప్రాంగణం నిండిపోయింది. ఈలలు, కేరింతలతో హోరెత్తింది. జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలు మార్మోగాయి. సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని జనం ఆసక్తిగా విని చప్పట్లతో మద్దతు ప్రకటించారు.





భువనగిరి ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం

# భువనగిరికి ఐటీ.. ఇండస్ట్రియల్ హబ్

8లో..

**రెండింటినీ జిల్లా కేంద్రానికి తీసుకొస్తాం**

**వేలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తాం**

- త్వరలోనే బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా సాగునీరు
- స్వయంగా నేనే వచ్చి ప్రారంభోత్సవం చేస్తా
- నృసింహసాగర్‌తో లక్ష ఎకరాలు సస్యశ్యామలం
- భువనగిరిలో కాంగ్రెస్ హయాంలో అరాచక పాలన
- కిరాతకవాదులను ఏరిపారేసిన బీఆర్ఎస్
- జిల్లా ఏర్పాటు తర్వాత అద్భుతమైన అభివృద్ధి
- భవిష్యత్‌లో యాదాద్రి బంగారు తునక అవుతుంది
- 50వేలకు పైగా మెజార్టీతో పైళ్ల శేఖర్‌రెడ్డి గెలుపు
- దీవించి హ్యాట్రిక్ విజయం అందించాలి
- ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి

ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

## సునీతమ్మకు బీ ఫామ్



బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా సోమవారం బీ ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో విజయం సాధించాలని సీఎం కేసీఆర్ ఆకాంక్షించి ఆశీర్వదించారు.

*– యాదగిరిగుట్ట, అక్టోబర్16*

## సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష



అర్వపల్లిలో ఎన్నికల సమర శంఖారావాన్ని పూరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు

- తుంగతుర్తి అభివృద్ధి ఘనత ఎమ్మెల్యే గాదరి కిశోర్‌దే
- మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- అర్వపల్లిలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

7లో..